# అభివృద్ధిలో తగ్గేదేలే..!

## నియోజకవర్గ అభివృద్ధికి కదలివస్తున్న అన్ని పార్టీలు ...!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కవాడిగూడ డివిజన్ పరిధిలోని దోమలగూడ పార్కులో ఓపెన్ జిమ్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే ముఠాగోపాల్, తదితర ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఎన్నికల అనంతరం మారిన రాజకీయ ముఖచిత్రం తో తప్పనిసరిపరిస్థితుల్లో ముషీరాబాద్‌లో అన్ని పార్టీల నాయకులు కలిసి అభివృద్ధిపనుల్లో భాగస్వామ్యం కాకతప్పడం లేదు. ప్రోటోకాల్ సమస్య ఉండటంతో అందరూ కల్సి పనిచేస్తున్నారు. దీంతో ముషీరాబాద్‌లో బేషజాలకు పోకుండా అన్ని పార్టీలు కలిసి పనిచేస్తున్న అపూర్వ సన్నివేశం కన్పిస్తుంది!బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలంతా అభివృది ధ కార్యక్రమాల్లో ఒకే చోట కన్పించడం అరుదైన దృశ్యం ఆవిష్కరిం పబడుతుంది.కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉంది. బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. బీఆర్ఎస్ పదేళ్ళు రాష్ట్రాన్ని పాలించన పార్టీ ..అభివృద్ధిలో తగ్గేదేలా..అంటూ మూడు పార్టీలు ముందుకు వస్తున్నాయి.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఉదయం జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఎమ్మెల్యే గాంధీతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాధ్ రెడ్డి, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ తదితరులు ఎమ్మెల్యే గాంధీతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.



### ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతర కోసం

# అధికారులతో సమావేశం

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



డివ్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; ఈ నెల 21 వ తేదీన జరిగే సికింద్రాబాద్ బోనాల ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించుకుందామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ పరిసరాలలో పర్యటించి 21 వ తేదీన జరిగే బోనాల ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన సికింద్రాబాద్ బోనాల ఉత్సవాల సందర్భంగా మహంకాళి అమ్మవారిని దర్శించుకోవడం కోసం వివిధ ప్రాంతాల నుండి లక్షలాదిమంది భక్తులు వస్తారని, వారు ఎలాంటి అసౌకర్యానికి, ఇబ్బందులకు గురికాకుండా శాఖల మద్య సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా 22 వ తేదీన రంగం (భవిష్యవాణి), అంబారీ పై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి దర్శనం సందర్భంగా క్యూ లైన్ లలో ఎలాంటి తోపులాటకు ఆవకాశం లేకుండా పటిష్టమైన భారికేడ్ లను ఏర్పాటు చేయాలని చెప్పారు. అదేవిధంగా భక్తులకు త్రాగునీటిని అందుబాటులో ఉంచే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ పరిసరాలలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ లను కూడా ఏర్పాటు చెయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి హోదా లో శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి అత్యంత ఘనంగా నిర్వహిస్తూ వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్ర పండుగగా ప్రకటించిన తర్వాత బోనాల ఉత్సవాల విశిష్ఠత మరింత పెరిగిందని చెప్పారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగనిరీతిలో అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. బోనాల ఉత్సవాలలో భక్తులకు సేవలు అందించే వాలంటీర్ లకు ఫోటోతో కూడిన ప్రత్యేక పాస్ లను జారీ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతల పర్యవేక్షణ కోసం అదనపు పోలీసు సిబ్బంది నియామకంతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. మిగతా 2లో

# కళాకారులకు చేయూతనిద్దాం

## నాటక రంగాన్ని కాపాడుకుందాం

### వనస్థలిపురంలో సురభి కళాకారుల నాటక ప్రదర్శన ప్రారంభోత్సవంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనాటక రంగాన్ని కాపాడడంతో పాటు భావి తరాలు కూడా నాటకం గురించి తెలుసుకోవాలనే సంకల్పంతో నాటక రంగాన్ని కాపాడుతున్న సురభి కళాకరులు అభినందనీయులని, నాటకమే ఊపిరిగా జీవితాన్ని సాగిస్తున్న సురభి కళాకారులకు తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ ఐఏఎస్ శైలజారామయ్యర్ తెలిపారు. వనస్థలిపురం హుడా ఓపెన్ ఆడిటోరియంలోని సురభి థియేటర్‌లో శ్రీ వినాయక నాట్య మండలి వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ మాస నాటక మహోత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన నాటక మహోత్సవానికి శైలజారామయ్యర్ హాజరై నాటకాన్ని తిలకించి కళాకారులను అభినందించారు. సినిమా సెట్టింగులను తలపించే విధంగా నాటక రంగ థియేటర్‌ను అలంక రించి నాటకాభిమానుల అభిరుచులకు అనుగుణంగా, వారి మన్ననలు పొందే విధంగా నాటకాలు ప్రదర్శిస్తున్న శ్రీ వినాయక నాట్య మండలి కళాకారులు అభినందనీయులని వారిని ఆదుకొని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. నాటకమే ఊపిరిగా, నాటకమే జీవితంగా జీవనం సాగిస్తు ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి నాటకాలు వేస్తున్న తమ ను ఆర్థిక సమస్యలు తీవ్రంగా వెంటాడుతున్నాయని కళను, నాటకాన్నే నమ్ముకున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని, తమకు కనీసం ఉండడానికి ఒక స్తిర నివాసం కెటాయించే విధంగాచూడాలని ఈసందర్భంగా శ్రీ వినాయక నాట్య మండలి నిర్వామకులు వెణుగోపాల్‌రావు విజ్ఞప్తి చేశారు.

# ఫలించిన నీలిమ వ్యూహం

- డెహ్రా ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం...
- ఎన్నికల అబ్జర్‌వర్‌గా డాక్టర్ కోట నీలిమ సమర్థవంతంగా విధులు
- హర్షం వ్యక్తం చేసిన హిమాచల్ నేతలు
- ప్రశంసలు కురిపించిన ఏఐసీసీ పెద్దలు
- భవిష్యత్‌లో నీలిమకు మరిన్ని పదవులు కట్టబెట్టే అవకాశం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్నగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోట నీలిమ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించిన డెహ్రా అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘనవిజయం సాధించారు. హిమాచల్ ప్రదేశ్లోని డెహ్రా నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే బీజేపీలో చేరడంతో ఇక్కడ ఉపఎన్నికల నిర్వహించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో కోట నీలిమను ఆ నియోజకవర్గం ఎన్నికల అబ్జర్వర్గా ఏఐసీసీ నియమించింది. దీంతో కోట నీలిమ డెహ్రా నియోజకవర్గంలో విస్తృాఎతంగా పర్యటించి అక్కడ బరిలో నిలిచిన హిమాచల్ప్రదేశ్ ముఖ్యమంత్రి సతీమణి, కాంగ్రెస్ అభ్యర్థి కమలేశ్ ఠాగూర్ గెలువు కోసం విశేష కృాఎషి చేశారు. ఆ రాష్ట్రంతో గతంలో ఉన్న అనుబంధాన్ని ఉపయోగించికుని నీలిమ విస్తృాఎత ప్రచారం చేపట్టారు. దీంతో కమలేశ్ ఠాగూర్ 9 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నియోజ కవర్గంలోని నాలుగు మండలాల్లో నీలిమ బూత్లా యిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషించి.. లోటుపా ట్లను సవరిస్తూ ప్రజలకు పార్టీని చేరువ చేశారు. తెలంగాణలోని సనత్నగర్లో పోటీ చేసిన అనుభవం, ఉన్నత విద్యార్హ తలు, హిమా చల్తో ఉన్న అనుబంధం కారణంగా డాక్టర్ నీలిమ డెహ్రా ఉప ఎన్నికల్లో తన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహిం చారు. నీలిమ పనితీ రుపై స్థానిక కాంగ్రెస్ నేతలు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఇక ఏఐసీసీ పెద్దలు కూడా నీలిమ పనితీరును మెచ్చుకున్నట్లు తెలుస్తోంది. భవిష్య త్లోనూ పార్టీ కోసం ఆమె సేవలు విని యోగించుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# ఎటు పోవాలీ..?



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఎటుపోవాలీ..అంటూ కవి ఆర్ద్ర (సికిం ద్రాబాద్)సంఘర్షణ కవిత్వ రూపంలో ఇలా ఉంది...1ఃఎటు పోవాలీ నేనీ రోజు...చూసే కళ్ళు అంచనాలు వేస్తాయి ప్రామాణికాలకు తూగామా..లేదా నటించామా...సరి..ఏ కవచాలు లేకుం డా బ్రతకడానికి అర్హత లేదు,, కవరు చుట్టి పాలప్యాకెట్టు తీసుకె ళ్తాంగా..మరి మనల్ని కూడా ఏదో సంచుల్లో దాచేసుకుని బ్రతకాల్సి ందే...! దుఃఖం ...ఎటు పోవాలీ నేనీ రోజు..!2ః'నేను'ను బొందపెట్టి లోకం కొమ్మపై 'నేను'ను ముస్తాబు చేసి వేలాడదీయాలి!కూర్చున్న కొమ్మని ఎన్ని సార్లు నరుకుదాం..సంద్రంలో నదులు అనుసంధానం అనివార్యమేగా.. జనసంద్రమూ అంతే...గుంపులో ఉండి బురద జల్లితే ఎలా..లోకాన్ని మనసంతా నింపుకునిఒంటరివి అవుతావు ఎందుకు నేస్తం..నీవుగా ఉంటే చాలుగా...ఎటు పోవాలీ నేనీ రోజు?!

## ఆహుతులను ఆహ్లాదపరిచిన శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం ప్రవచనం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ హైదరాబాద్, వనస్థలిపురం భక్త సమాజం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ శివ మార్కండేయ దేవాలయ ప్రాంగణ ంలో జరుగుతున్న ప్రవచన సప్తాహ ంలో భాగంగా శనివారం సాయంత్రం శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం ప్రవచన కార్యక్రమం జరిగింది. చెరువు పినాకపాణి శర్మ అందించిన ప్రవచనం ఆహుతులను ఎంతగానో ఆహ్లాదపరిచిందని నిర్వాహకులు తెలిపారు. మంచి సమాజ నిర్మాణానికి, శాంతి సమాజ స్థాపనకు ప్రవచన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

### ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతర కోసం

# అధికారులతో సమావేశం

**మొదటి పేజి తరువాయి :**అదేవిధంగా బోనాల రోజున వచ్చే భక్తుల సంఖ్యను దృాఎష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో అందరి భాగస్వామ్యంతో బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి బిసి సమ్మయ్య, లా అండ్ ఆర్డర్ అదనపు బి సి పి అశోక్, ఏ సి పి సర్దార్ సింగ్, సీఐ పరశురాం, వాటర్ వర్క్స్ జిఎం వినోద్, శానిటేషన్ డి ఈ శ్రీనివాస్, క్రిస్టోఫర్, అగ్నిమాపక శాఖ అధికారి మోహన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, ఆలయ ఈవో మనోహర్ రెడ్డి, చైర్మన్ కామేశ్వర్ రావు, దక్కన్ సేవా సమితి అధ్యక్షుడు ధర్మవీర్, కార్పొరేటర్ టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, కిరణ్మయి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృాఎష్ణ, వెంకటేశన్ రాజు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కృష్ణాదిశేషు

#### అదుపు తప్పుతున్న సామాజిక మాధ్యమాలను నియంత్రించాలని వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి కిషన్‌రెడ్డిని కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, ప్రముఖ వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు పెంటపాటి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సెన్సార్ బోర్డు ద్వారా సినిమాలలో సమాజానికి హానిచేసే దృశ్యాలను డైలాగులను నియంత్రివచ్చుని , సంస్కృతి సంప్రదాయాలను, దేశ ప్రతిష్టతను ఇనుమడింప చేయవచ్చని, కానీ రీల్స్, ఓ టి టి లాంటి మాధ్యమాలకు నియంత్రణ లేక పోవడం వల్ల అదుపు తప్పుతున్నాయని వివరించారు. తద్వారా సమాజానికి ముఖ్యంగా యువతపై చెడు ప్రభావం చూపుతుందని మంత్రికి విన్నవించారు. స్పందించిన మంత్రి ఈ విషయంపై సంబందిత అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారని కృష్ణాదిశేషు చెప్పారు. సీనియర్ సిటిజన్స్ సమాజ హితం కోసం తమ సమయాన్ని కెటాయించాలని సూచించారన్నారు. మంత్రిని కలిసిన వారిలో కృష్ణాదిశేషుతో పాటు బిజెపి యువ మోర్చా జనరల్ సెక్రటరీ జ్యోతి ఉన్నారు.

### పెండింగ్‌లో ఉన్న పనులతో పాటు నూతన పనులను

# త్వరలోనే చేపడుతాం

### ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పెండింగ్లో ఉన్న పనులతో పాటు నూతన పనులను త్వరలోనే చేపడుతామని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృాఎషి చేస్తామని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పేర్కొన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని కావ్య ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి కాలనీలో నెలకొని ఉన్న భూగర్భ డ్రైనేజీ, నూతన రోడ్డు నిర్మాణ పనులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద మాట్లాడుతూ ఎన్నికల కోడ్ తో నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తిచేసి నూతనంగా చేపట్టవలసిన పనులపై వ్యయ ప్రణాళికలు రూపొందించి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రసన్న బాబు, కోశాధికారి రామకృాఎష్ణ, సంక్షేమ సంఘం సభ్యులు ప్రసాద్, శ్రీకాంత్, వి.ఎన్ చారి, ఎస్. మురళి, కె. మురళి, సరిత, సుదర్శన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 6న బీసీల చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50% రిజర్వేషన్ల అమలతో పాటు ,రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరుతూ ఈనెల 6న చలో పార్లమెంట్ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ యువజన సంఘం అధ్యక్షులు భరత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఈ ఆందోళనకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్, సమాజ్వాది, రాష్ట్రీయ జనతాదళ్, డిఎంకె ,అన్నాడీఎంకే ,జనతాదళ్ తదితర పార్టీలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దేశంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని, మెజారిటీ ప్రజలను అణిచిపెట్టడం రాజ్యాంగ వ్యతిరేకమని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో పేర్కొన్న సమానత్వం ,సామాజిక న్యాయం 70 సంవత్సరాల తర్వాత కూడా అమలు కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక ,రాజకీయ రంగాల్లో జనాభా ప్రకారం వాటా ఇచ్చే విధంగా బీసీల బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో అన్ని

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య వెల్లడి**

కులాలకు వారి జనాభా ప్రకారం అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని అన్నారు బీసీలు అంటే ఉత్పత్తి కులాలు మాత్రమే కాదని ,దేశ సంపదను సృష్టించే ఆర్థిక వనరులని వెల్లడించారు. పన్నుల్లో అధిక వాటా శాతం ఉన్న .. బడ్జెట్లో కనీస వాటా దక్కకపోవడం సహేతుకం కాదని ధ్వజమెత్తారు. రాజకీయ రంగంలో బీసీల ప్రాతినిధ్యం 14 శాతానికి దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గణాంకాలను పరిశీలించాలన్నారు. ఉద్యోగ రంగంలో 9 శాతం, పారిశ్రామిక రంగంలో ఒక శాతం ,సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జిలకు ఒక శాతం, ప్రైవేట్ రంగంలోని ఉద్యోగాల్లో ఐదు శాతం ప్రాతినిధ్యం లేదంటే బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. కేంద్ర విద్యా ఉద్యోగ రిజర్వేషన్లు జనాభా ప్రకారం 27 నుంచి 56 శాతానికి పెంచాలని, పంచాయతీరాజ్ సంస్థల్లో రిజర్వేషన్లను 22 నుంచి 50% పెంచాలని కోరారు. విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ ను తొలగించాలని చెప్పారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకుంటే దేశాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు. ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీలకు కూడా ఒక చట్టాన్ని తీసుకురావాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కేంద్ర స్థాయిలో సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జనాభా లెక్కలలో బీసీ కులాల వారీగా లెక్కలు సేకరించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చకుంటే భవిష్యత్తులో దేశవ్యాప్త ఉద్యమానికి సన్నద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డికి సన్మానం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డికి పిఈటీలు, పి.డి లుసన్మానం హైదరాబాద్' తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (సాట్స్) చైర్మన్ గా పదవి బాధ్యత స్వీకరించిన కె. శివసేనారెడ్డిని తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరెడ్డి ,రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి . లక్ష్మయ్య లు ఘనంగా సన్మానించారు. గచ్చిబౌలిలోని సాట్స్ అథ్లెటిక్స్ స్టేడియంలో శనివారం నూతన చైర్మన్ శివసేనారెడ్డి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో భారీ సంఖ్యలో పీఈటీలు, పీడీలు, క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు , క్రీడ అభిమానులుఆయను ఘనంగా సన్మానించారు.

# సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతులు కల్పనకు కృషి : శంభీపూర్ రాజు

దుందిగల్ మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతులు కల్పనకు కృషిషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.





వి నటేష్ 16వ పుట్టినరోజు వేడుకలు సికింద్రాబాద్ ప్రధాన వార్తలు; 16వ పుట్టినరోజు సందర్భంగా కుమ్మరిగూడ సీనియర్ రాజకీయ నాయకుడు సందీప్ యాదవ్, బన్సీలాల్పేట్ దినేష్, కంటోన్మెంట్ బిజియం శివ యాదవ్, బండిమెట్ ప్రసాద్, విజయ్ కొత్తగిరి ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## బీజేఎంసీని సమస్యలు లేని కార్పోరేషన్‌గా తీర్చిదిద్దుతా

### మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 13) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్లో ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ తెలిపారు. ఎప్పకటిప్పుడు జలమండ లి అధికారులతో చర్చించి నీటి సమస్యల పరిష్కారంపై దృష్టి పెడుతున్నామన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని ఎర్రకుంటకు జలమండలి జీఎం, మేనేజర్‌తో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా తలెత్తుతున్న నీటి సమస్యపై అధికారులతో మాట్లాడారు. ఈ మేరకు చేపట్టిన చర్చల్లో లైన్‌మెన్‌ను అందుబాటులో ఉండి సక్రమంగా నీటిని అందించేలా చూడాలని అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని నీటి సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో మాట్లాడటం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా తీసుకొని పని చేస్తున్నామని వివరించారు. అందరికీ మంచినీటిని అందించి సమస్యలు లేకుండా కార్పోరేషన్‌ను తీర్చిదిద్దుతానని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీఆర్వోల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 13) ః వీఆర్వోల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను శనివారం చేవెళ్ల డివిజన్ వీఆర్వోల సంఘం సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా రెవెన్యూలో సేవలందించిన వీఆర్వోలను అటెండర్, స్లీపర్, వంట కూక్, మహిళా జీప్ డ్రైవర్, రికార్డు కీపర్, రికార్డు అసిస్టెంట్, తోటమాళి, టైపిస్ట్, వార్డు ఆఫీసర్, జూనియర్ స్టేనో, సీనియర్ స్టేనో, సీనియర్ అసిస్టెంట్, సూపరిండెంట్‌గా వివిధ శాఖలలో బదిలీ చేయడంతో పదోన్నతులు కోల్పోయామని, 26సంవత్సరాల సర్వీస్ 0సర్వీస్‌గా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు. కుటుంబాలను వదిలి వంద కిలోమీటర్ల ఇతర జిల్లాలకు బదిలీ చేశారని, బలవంతపు సర్దుబాటు ద్వారానే ఉద్యోగాలు కల్పించారన్నారు. వీఆర్వోలను అవమానించి ఆర్థికంగా, మానసికంగా, సామాజికంగా తీవ్రంగా నష్టపరిచారన్నారు. ఉద్యోగ హక్కులకు, మానవ హక్కులకు తీవ్ర విఘాతం కలిగించారన్నారు. వీఆర్వోలను మళ్లి రెవెన్యూ శాఖలో విధుల్లోకి తీసుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వీఆర్వోల సంఘం డివిజన్ అధ్యక్షులు గోపాల్, సభ్యులు రాఘవేందర్‌రావు, వీరాకుమార్, ప్రసాద్, రాములు, శంకరయ్య, గోపాల్, వెంకటేశ్, నాగేశ్వర్‌రావు, రఘుపతిరెడ్డి, కిష్టయ్య, నర్సింహ్మా, మహ్మద్, లింగం, నాగరాజు ఉన్నారు.

# కొలువుదీరిన శంషాబాద్ ఏబీవీపీ నూతన కమిటీ





శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 13) : శంషాబాద్ ఏబీవీపీ నూతన కమిటీ కొలువుదీరింది. నూతన అధ్యక్షులుగా దిద్యాల సాయిబాబా, కార్యదర్శి చరణదేవ్, సంయుక్త కార్యదర్శులు నవీణ్, శివ, జ్యోతి, మేగన, ఉపాధ్యక్షులు విజయ్, చరణ్, భరత్, భార్గవ్, అనూషలు ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాశ్, సంఘటన కార్యదర్శి, పృద్వీరాజ్, జిల్లా కనికవనర్ మహేశ్, ఆల్ఇండియా కళామంచ్ కోకన్వీనర్ మణికంఠ, రాష్ట్ర కోకన్వీనర్ ప్రదీప్, పాల్గొన్నారు.

## బ్రాహ్మణులంతా ఐక్యమత్యంగా ఉండాలి

### –జిల్లా బ్రహ్మణ సేవా సంఘం ఎన్నిక

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 13) ఃబ్రహ్మణులంతా ఐక్యమత్యంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా బ్రహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మంగు రఘువరున్ అన్నారు. శనివారం చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో రిటైర్డ్ జడ్జీ కె.జానకిరామ్ రిటైర్డ్ తహసీల్దార్లు వి.రామారావు, ఎస్.రఘువీర్ పండిత్ పర్యవేక్షణలో రంగారెడ్డి జిల్లా బ్రహ్మణ సేవ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మంగు రఘువరున్, ప్రధాన కార్యదర్శిగా సృజన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా బోర్పట్ల విరాట్ స్వరూప్, కార్యదర్శులుగా రవిశర్మ, ఆర్.వి.సుబ్రమణ్యం, వేలేటి పవన్‌కుమార్‌శర్మ, ఆనంద్‌శర్మ, మహిళా అధ్యక్షురాలు స్వప్నసతీష్, కార్యనిర్వహక కార్యదర్శి నవీన్‌కుమార్ ఎన్నుకున్నారు.

## మైనింగ్ తవ్వకాలను రద్దు చేయాలి : ఏఐకెంఎస్ డిమాండ్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 13) ఃచేవెళ్ల మండలం అంతారం గ్రామంలో నిర్వహిస్తున్న మైనింగ్ తవ్వకాలను రద్దు చేయాలని ఏఐకెంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.మహేందర్ శనివారం మైనింగ్ తవ్వకాలను పరిశీలించారు. గత 15సంవత్సరాలుగా అంతారం గ్రామంలోని సర్వే నెం.185లో నిర్వహిస్తున్న మైనింగ్ తవ్వకాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తవ్వకాలను జరిపి ఖనిజ సంపదను దోచుకుంటున్నారని మండిపడ్డారు. కాంట్రాక్టర్, అధికారులు కుమ్మకై ఇష్టానుసరంగా తవ్వకాలు జరుపుతున్నారన్నారు. గనులు తవ్వడం వల్ల కాలుష్యం ఏర్పడి మానవునిపై ప్రభావం పడుతుందన్నారు. భూగర్భ గనుల తవ్వకాల వల్ల రెండు పొరలు తగ్గి వృక్ష సంపద, మానవునిపై ప్రభావం పడి వివిధ రోగాలు వస్తున్నాయన్నారు. మైనింగ్ తవ్వకాలు నిలిపి గ్రామస్థులకు న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు.

## కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయ్యాలి : డి.చంద్రయ్య

శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 13) : కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని ఏఐటీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.చంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం శంషాబాద్‌లో జరిగిన ఏఐటీయుసీ జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశాని హాజరైన ఆయన మాట్లాడుతు... రాష్ట్రప్రభుత్వం వెంటనే కనీస వేతన జీఓను విడుదల చేయాలి, కాంట్రాక్ట్ ఉధ్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. 26వే ల జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లాలో వందలాదిమంది కిర్మకులు పరిశ్రమల్లో పనిచేస్తున్నారు వారికి బధ్రత లేకుండా పోయిందన్నారు. సరియైన బధ్రత పరికరాలు లేక ఎంతోమంది ప్రానాలు కోల్పోతున్నారన్నారు. ఏఐటీయుసీ ప్రధాన కార్యద ర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతు... అసంఘటిత కార్మికులు వేల సంఖ్యల్లోవున్నారు వారందరికి మౌళిక సదుపాయాలు కనీస వేతనం కల్పించాలని అన్నారు. రాబోయే కాలంలో సీఐటీయు ఆద్వర్యంలో కార్మిక పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పర్వతాలు, జిల్లా అధ్యక్షులు రామస్వామి, జిల్లా కార్యదర్శి దత్తు నాయక్, వనంపల్లి జైపాల్ రెడ్డి, చంద్ర యాదవ్, శ్రీను, సత్యనారాయణ, హరిసింగ్ నాయక్, మల్లేశ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తత్త్వవేత్త నారాయణగురు



ముషీరాబాద్,/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : నారాయణగురు సామాజిక తత్త్వవేత్త అని, అంటరాని తనంపై పోరాడిన సంస్కరణవాది అని , అణగారిని వర్గాల అభ్యున్నతికి విశేష కృషిజరిపి విజయాలు సాధించాడని, ఆయన కేవలం కేరళాకే పరిమితం కాకుండా భారత సామాజిక విప్లవానికి, సాంఘిక చైతన్యానికి ప్రతీక అని, అణగారిన వర్గాలకు ప్రత్యేకంగా దేవాలయాలు నిర్మించి అందరికి ప్రవేశం కల్పించిన సాహసి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. కేరళ సామాజిక సాంస్కృతిక, జీవనానికి పునాదులు వేసిన నారాయణ గురు మహా యోగి అని వారు పేర్కొన్నారు. సర్వమత సమ్మేళనం,వైకోం సత్యాగ్రహం (1924-2024) శతాబ్ది ఉత్సవాలను రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. గురు ధర్మ ప్రచారణ సభ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగటంది. సత్యాబాయి శివదాస్, డా.సాయిబాబాగౌడ్, పల్లె ఉపేందర్‌గౌడ్ లు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. 'మానవులకు వేరువేరు జాతులు ఎందుకు? జీవప్రాణులంతా ఒకే జాతిగా ఉన్నాయికదా! '-అని మానవులంతా ఒక్కటేనని నారాయణగురు బోధించారని, అద్వైత సిద్ధాంతాన్ని నారాయణగురు బోధించి , ఆచరించాడని ఓయూ సోషియాలజీ రిటైర్డ్ ప్రొఫెసర్ భట్టు సత్యనారాయణ పేర్కొన్నారు .ఒకే కులం ఒకే మతం ఒకే దైవం అని నారాయణగురు బోధించారని తెలిపారు. సోషయాలజీలో ఆరిజన్ ఆఫ్ రెలిజియన్ బోధించడం జరుగుతుందన్నారు. గొప్ప సాధువు నారాయణగురువు అని భట్టు పేర్కొన్నారు. .ఆచరణ సులువైన మార్గాలను బోధించాడు. నారాయణ గురుది గొప్పవ్యక్తిత్వం అని పేర్కొన్నారు. గాంధీజీ , రవీంద్రనాథ్ ఠాగూర్ లు నారాయణగురు బోధనలు, ఆచరణలను చూసి స్ఫూర్తిపొందరాని అన్నారు. అన్నిమతాలసమ్మేళనంకు నూరేళ్లుపండుగ జరపడం గొప్పవిషమని భట్టుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మతాల పెద్దలు పాల్గొని నారాయణగురు జీవితం, వ్యక్తిత్వం, తాత్త్వికతలను వివరించారు.బాలల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. శ్రీనారాయణ విద్యాభవన్ కానాజిగుడ సికింద్రాబాద్ బాలలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. క్రిస్టియన్, బౌద్ధ, హిందూ, ముస్లీం పెద్దలతో పాటు సామాజిక ఉద్యమాల మేధావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. .,.

# పుస్తకావిష్కరణ

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : డా.తూర్పు మల్లారెడ్డి రచించిన సాహిత్యవ్యాసాల పుస్తకం అన్వేషణ-ఆవిష్కరణసభ రవీంద్రభారతిలో జరిగింది. డా.నందిని సిధారెడ్డి (తెలంగాణ సాహిత్యఅకాడమీ తొలి అధ్యక్షులు)పుస్తకాన్ని ఆవిష్కరించారు. డా.నాళేశ్వరం శంకరం, డా.వి.శంకర్, డా.ఏనుగు నరసింహారెడ్డి, డా.మామిడి హరిక్రిష్ణ, బైసాదేవదాసు, కందుకూరి శ్రీరాములు-సాహితీవేత్తలు అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రచయితల సంఘం నిర్వహిజచింది.



కాప్రా,మేజర్ న్యూస్. శ్రీ భావనఋషి వెల్ఫేర్ అసోవియేషన్ పద్మశాలి టౌన్షిప్ నూతనంగా ఎన్నికైన ప్యానెల్ సభ్యులు శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ లో ఉన్న పారిశుధ్య, స్ట్రీట్ లైట్, సెంట్రల్ లైటింగ్ సమస్యల ను పరిష్కరించాలని కోరారు .సంబంధిత అధికారులతో చర్చించి తక్షణమే సమస్యను పరిష్కరించేలా కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి , మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి టౌన్షిప్ ప్రెసిడెంట్ ఎం నరేంద్ర రెడ్డి, హానరరీ ప్రెసిడెంట్ నవీన్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాము, జనరల్ సెక్రటరీ నామాల సుగుణేశ్వర్, ట్రెజరర్ సదానందం గౌడ్ మాదిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ లత నర్సింహ, శివా రెడ్డి కుమార స్వామి, పరమేశ్ , అఖిల్ రామన్న అంద్రూస్ శ్రావణ్ రవి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను కట్టడి చేయాలి

కాప్రా,మేజర్ న్యూస్.. వుట్టగొడుగుల్లా వుట్టుకొస్తున్న ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను కట్టడి చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ అన్నారు.ఏఐవైఎఫ్ ఉప్పల్ మండల సమావేశం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నెర్లకంటి శ్రీకాంత్, సత్య ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల ఆగడాలు అధికమయ్యాయని,.ఒక్కో సెంటర్లలో లెక్కకు మించి ఒకే గదిలో నిరుద్యోగులకు కోచింగ్ ఇస్తున్నారని వారు అన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థుల నుండి అధిక ఫీజులను వసూళ్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నోటిఫికేషన్ ల ద్వారా ఉద్యోగాలను




భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నేతలు గిరిబాబు, చంద్రశేఖర్, రవి కుమార్, స్వప్న, సంధ్య రాణి, కిరణ్, ప్రణవ్, సూర్య, భరత్ తదితరులు పాల్గొన్నారు

# శైలజామిత్ర 'వష్టి' కథలు ఆవిష్కరణ నేడు..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :శైలజామిత్ర కవిత్వం, కథ,నవల,వ్యాసం ,అనువాద, సమీక్ష,విమర్శనా వ్యాసాలు విరివిగా రాస్తూ ప్రసిద్ధిచెందారు. బహుముఖీన ప్రతిభావంతురాలు. వివిధ సాహితీసంస్థల నుంచే గాక తెలుగు యూనివర్సిటీ నుండి కీర్తిపురస్కారాన్ని కూడా అందుకున్నారు.శైలజామిత్ర నాలుగో కథాసంపుటి 'వష్టి'.జీవితానుభవాల్లోంచి మొతకెత్తిన కథలు ఇవి.ఇతరులు స్పృశించని అంశాలను కథావస్తువులుగా తీసుకుని సాగించిన సృజన ఈ రచనలు. శైలీశిల్పాలతో తనదైన ముద్ర వేసారు ఈ రచయిత్రి.మనుషుల జీవితాలను హృద్యంగా చిత్రించారు.శైలజామిత్ర కథాసాహిత్యం మనపై బలమైన ముద్రవేస్తుంది.శైలజామిత్ర కథాసంపుటి 'వష్టి'ఆవిష్కరణ నేడు జూలై14న ఆదివారం- త్యాగరాయగానసభలో ఉదయం 10గంటలకు నిర్వహిస్తుంది లేఖిని మహిళా రచయిత్రుల వేదిక.ప్రముఖ రచయిత సయ్యద్ సలీంతో పాటు కళాజనార్ధనమూర్తి, డా.అత్తలూరి విజయలక్ష్మి,సత్యమిత్ర, కస్తూరి అలివేణి, షామీర్ జానకీదేవి, వీణ మునిపల్లి, కుసుమా ఉప్పలపాటి, ,హనిషలు పాల్గొంటున్నారు.

# సదాశివుడు స్మారక పుంస్కారాల ప్రదానం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : గోదావరి గొంతుక మల్లావఝుల సదాశివుడు స్మారక పురస్కార ప్రదాన సభ రవీంద్రభారతిలో జరిగింది. దేశపతి శ్రీనివాస్ సభాధ్యక్షత వహించారు. మోహనరుషి(2022), పసునూరి శ్రీధర్‌బాబు(2023) లకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేసారుప సిటీకాలేజీ తెలుగుశాఖ అధ్యక్షులు కోయికోటేశ్వరరావు ప్రధానవక్తగా విచ్చేసారు. సిద్దిపేట ఎమ్మెల్యేమాజీ మంత్రి టి.హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

# వి నటేష్ 16వ పుట్టినరోజు వేడుకలు



సికింద్రాబాద్ ప్రధాన వార్తలు; 16వ పుట్టినరోజు సందర్భంగా వి నటేష్ స్నేహితులు ఆయన పుట్టినరోజును ఆధ్యానగర్లోని అతని నివాసంలో జరుపుకున్నారు. ఈ వేడుకల్లో త్రిశాంక్, అభి, రేవంత్, సుపరాథిక్, నాని, నక్షిత, డాన్ అమోఘ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన ఉండాలి

## మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమాజంలో పెరుగుతున్న విపరీత ధోరణులకు కారణం మానసికంగా ఆరోగ్యంగా లేకపోవడమేనని, సమాజంలో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రస్తుతం ఎంతైనా ఉందని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి అన్నారు.తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ ( టి పి ఏ ) ఆధ్వర్యంలో శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో టీపీఏ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి మాట్లాడుతూ... ప్రస్తుత



సమాజంలో మానసిక ఆరోగ్యం అత్యంత కీలకమైందని, ఆ దిశగా పని చేస్తున్న సైకాలజిస్టుల సేవలు అభినందనీయమన్నారు.సైకాలజిస్టులకు భద్రత, భరోసా కల్పించుటకు 'సైకాలజిస్టుల కౌన్సిల్' ఎంతో అవసరమన్నారు.అనంతరం మాజీ జాతీయ మహిళా కమీషన్ సలహాదారులు డా.త్రివురాణ వెంకటరత్నం మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సైకాలజిస్టుల సేవలు గుర్తించవలసిన అవసరం ఉందన్నారు.సమాజంలోని రుగ్మతలు రూవుమాపడానికి కౌన్సిలింగ్ ఒక పదునైన ఆయుధంగా ఉపయోగపడుతుందని, మహిళల భవిష్యత్తుకు మంచి భరోసా ఇవ్వడానికి ప్రస్తుత సమాజంలో కౌన్సిలింగ్ అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందన్నారు.మహిళలు విశ్వాసం, ఆత్మాస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు.వేధింపులకు గురైన మహిళాలకు ధైర్యాన్ని ఇచ్చి వారిలో మనోధైర్యాన్ని, జీవితం పట్ల విశ్వాసాన్ని పెంపొందించాల్సిన బాధ్యత సైకాలజిస్టులపై ఉందని ఆమె పేర్కొన్నారు.తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ మాట్లాడుతూ.. తమ అసోసియేషన్ గత ఏడు సంవత్సరాలుగా సమాజంలోని మానసిక రుగ్మతల నిర్మూలనకు అనేక అవగాహన కార్యక్రమాలు

### గోల్కొండలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాలను

# ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ఠమైన చర్యలు

### ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజ రామయ్యర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గోల్కొండ కోటలోని చారిత్రాత్మకమైన శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆదివారం జరిగే ఆషాడ మాసం మూడో బోనం సమర్పణ బోనాల ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం గోల్కొండ కోట ఆవరణలో పోలీస్,రెవెనూ,విద్యుత్, ఆర్. అండ్ బి.,దేవాదాయ,వైద్య,మున్సిపల్,అగ్ని మాపక శాఖల అధికారులతో ప్రత్యేకంగా ఆమె సమీక్షా సమావేశం నిర్వహించి, సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయానికి విచ్చేసే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఏలాంటి ఆవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం బందోబస్తును పర్యవేక్షించాలని, ఆర్. అండ బి. శాఖ అధికారులు,భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా బారికేట్లను ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలని, అగ్ని మాపక శాఖ అధికారులు ఫైర్ ఇంజన్లు,వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్స్‌లు సిద్దంగా ఉంచాలని ఆమె సూచించారు. విద్యుత్ శాఖ రెప్పపాటుకూడ విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం కలుగకుండ విద్యుత్ సరఫరా చేయాలని, సి.సి. కెమెరాలద్వారా అనుక్షణం పరిస్థితిన పర్యవేక్షించాలని,బల్దియా అధికారులు,దేవస్థాన పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, రెవెన్యూ శాఖ ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆమె సూచించారు. బోనాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమీషనర్ హన్మంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,నగర అదనపు కమీషనర్ విక్రమ్‌సింగ్ మాన్, డిప్యూటీ పోలీస్ కమీషనర్ చంద్రమోహన్, ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అర్వింద్ మహేష్‌కుమార్,దేవాలయ కమిటీ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరాజు కోవెల,గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్,గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్య తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల సమస్యలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా త్వరలో ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను ప్రారంభిస్తాం-జిల్లా కలెక్టరు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: వయో వృద్దులు ఏదుర్కొంటున్న సమస్యలను రానున్న రోజుల్లో ఆన్‌లైన్‌లో నేరుగా దరఖాస్తు చేసుకునేలా త్వరలో ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను ప్రారంభిస్తామని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వయో వృద్దుల ఆస్తి వివాదాలకు సంబంధించి జిల్లాలో 200 పై చిలుకు కేసులను పరిష్కరించామని,సీనియర్ సిటిజన్ కేసులు పరిష్కారంలో హైదరాబాద జిల్లా ఉన్నత స్థానంలో ఉందన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వయో వృద్దుల సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వయో వృద్దులకు ఏలాంటి ఇబ్బందదులు కలుగకుండా తమ ఆస్తులకు సంబంధించిన సమస్యలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేవిధంగా ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను జిల్లాలో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో వయో వృద్దుల సంక్షేమంకోసం తీసుకున్న వివిధ చర్యలను వివరించారు. జిల్లాలో ఉన్న అన్ని వృద్ధాశ్రమాలను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానం చేసి,వివిధ రకాల జబ్బులకు చికిత్స చేయనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో ఉన్నటువంటి అన్ని వృద్ధా ఆశ్రమములు యాజమాన్యాలతో ఒక ప్రత్యేక సమావేశంను ఏర్పాటుచేసి,వారు ఇస్తున్న సేవలను ,సౌకర్యాల గురించి తెలుసుకుంటామని,అంతేకాకుండా వృద్ధ ఆశ్రమలను సరియైన పద్ధతిలో నిర్వహించేవిధంగా తగిన సూచనలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వయో వృద్ధుల సంక్షేమ అధికారి ఏ. రాజేందర్,జిల్లా వైద్యాధికారి డా. వెంకటి,ఏ.సి.పి. ఆంజనేయులు,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో దశరథ్ సింగ్, బల్దియా పి.ఓ. అలీం,ప్రియదర్శిని,తివారి తదితరులు పాల్గొన్నారు.

# పాత బస్తీలో కొలువైన బీబీకా ఆలంను సందర్శించి, దట్టీలను సమర్పించిన నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: మొహర్రం పండుగను పురస్కరించుకుని శనివారం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా పలువురు నగర పోలీసు ఉన్నతాధికారులతోకల్సి పాతబస్తీలోని చారిత్రాత్మకమైన బీబీకా ఆలంను సందర్శించి, అక్కడ ప్రత్యేకంగా పీర్లకు దట్టీలను సమర్పించి,ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీబీ కా ఆలం నిర్వాహకులు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్‌కు ఘన స్వాగతంపలికి,ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా నగర అదనపు సి.పి. విక్రమ్ సింగ్ మాన్, నగర ట్రాఫిక్ అదనపు సి.పి. పి. విశ్వ ప్రసాద్, సౌత్ జోన్ డి.సి.పి.,నగర ట్రాఫిక్ డి.సి.పి.,తదితర ఇతర పోలీసు అధికారులతోకల్సి మొహర్రం పండుగ రోజున పాతబస్తీలో నిర్వహించే అంబారీ ఊరేగింపు రూట్ ర్యాలీ మార్గంను పూర్తిగా పరిశీలించి,ఊరేగింపు సందర్భంగా ఏలాంటి ఆవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకో కుండా గట్టీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని, విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు ఊరేగింపు నిర్వాహకులు, స్థానికులు, మైత్రి,పీస్ కమిటీ సభ్యులుకూడ పూర్తిగా సహకరించాలన్నారు.

## అన్నదానం



ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బసవతారకం హాస్పటల్లో 400మందికి అన్నదానం నిర్వహించారు. డైరెక్టర్ రంజిత్ కుమార్ కుమారుడు విశ్వక్సేన మొదటి పుట్టినరోజును పురస్కరించుకుని ఈ అన్నదానం నిర్వహించారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

### తెలంగాణ రాష్ట్ర నూతన డి.జి.పి. జితేందర్‌ను కలిసిన టి.ఎన్.జి.ఓ.స యూనియన్ కేంద్ర సంఘం ప్రతినిధి బృందం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: తెలంగాణ రాష్ట్ర నూతన డి.జి.పి.గా జితేందర్ నియామకం కావడంపట్ల టి.ఎన్.జి.ఓ.స యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీల ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగాకల్సి ఆయనకు శాలువాకప్పి ఫ్రూట్స్‌ను అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి.జి.పి. కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు వివిధ ఆఫీసుల్లో పనిచేసిన ఉద్యోగులకు తగిన భద్రత కల్పించాలని వారు కోరారు. అందుకు డి.జి.పి.జితేందర్‌గారుకూడ సానుకూలంగా స్పందించి,మీరు ప్రభుత్వానికి -ప్రజలకు వారధిగా పనిచేయుచున్నందున మీకు కావల్సిన భద్రత కల్పించడ తమ బాధ్యతఅని వారు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణగౌడ్,సిటీ ఆఫ్ స్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీకాంత్,భాగ్యనగర్ హౌజింగ్ సోసైటీ సభ్యులు మల్లారెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ లోని నాయక్ నగర్ బంజారా కాలనీలో వీధి దీపాల రిపేరు పనులు శనివారం అధికారులు చేపట్టారు, డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి గత గురువారం కాలనీలో పాదయాత్ర చేపట్టి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ సమస్యలపై కార్పోరేటర్ ప్రత్యేక దృూఎష్టి సారించి, సమస్యల పరిష్కారానికి కృూఎషి చేస్తున్నారు దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కాలనీ కాంగ్రెస్ నాయకులు విట్టల్ నాయక్ కార్పొరేటర్ స్వర్ణ రాజుకు ధన్యవాదాలు తెలిపారు



హస్తినాపురం డివిజన్ పరిధిలోని ద్వారక నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్లియర్ వ్యూ ఆప్టికల్ షాప్ ను స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయ క్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన కంటి అద్దాలను అందించాలని షాపు యాజమాన్యానికి సూచించారు... కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్....

# రథయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## – యాత్ర నిర్వాహణ వ్యవస్థా ప్రముఖులు పాపిశెట్టి రాము





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 13):ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం హైద్రాబాద్ కూకట్‌పల్లి ఇస్కాన్ దేవాలయ సౌజన్యంతో నిర్వహించిన పూరి జగన్నాథ్ రథయాత్రను విజయవంతం చేసిన ప్రజలు, అధికారులు, అనధికారులు, భక్తులు, నాయకులందరికి రథయాత్ర నిర్వాహణ వ్యవస్థా ప్రముఖులు పాపిశెట్టి రాము ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్పకొండ నుండి మార్కండేయ స్వామి ఆలయం వరకు వైభవంగా సాగిన స్వామివారి రథయాత్రకు ఆమనగల్లుతో పాటు సమీప మండలాలైన మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్, వెల్దండల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అశేక ప్రజానీకానికి స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన పూరి జగన్నాథ్ రథయాత్ర విజయవంతంపై శనివారం పాపిశెట్టి రాము మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రథయాత్రకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండ పకడ్భందీ చర్యలు చేపట్టిన పోలీసు అధికారులు, కృషిచేసిన వాలీంటీర్లతో పాటు బతుకమ్మలు , కోలాటాలతో రథయాత్రకు ప్రత్యేక శోభ తెచ్చిన మహిళలు, భక్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రజలందరి ఆధరాభిమానాలతో స్వామివారి కార్యక్రమాలను మరింత వైభవంగా నిర్వహించేలా కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం : డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 13) : అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని శాంతినగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతను ఇస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఇప్పటికే కోట్ల రూపాయల పనులను దశలవారిగా కార్పోరేషన్‌లో పూర్తి చేశామన్నారు. మరిన్ని సమస్యలను గుర్తించి వాటిపై సమగ్రంగా చర్చించి పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో 16 వ వార్డు కార్పొరేటర్ తనయుడు టింకురెడ్డి, నాయకులు దశరథ్, కుమార్ యాదవ్, కాలనీ అధ్యక్షుడు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జై జగన్నాథ రథయాత్ర



మణికొండ, మేజర్ న్యూస్(జులై 13): మణికొండ మున్సిపల్‌లోని పంచవటి కాలనీ రామాలయం దగ్గర నుండి జై జగన్నధ రథయాత్ర శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇస్కాన్, బ్లాజం కిడ్స్ మరియు రామాలయం ట్రస్టు ఆద్వర్యంలో ప్రారంభించగా ముందుగా బాల బాలికల చేత భగవద్గీత శ్లోకాలు ఆటపాటలతో జగన్నాథ రథయాత్ర గురించి వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచవటి కాలనీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ, రామాలయం ట్రస్టు అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రామారావు, భీమ్‌రెడ్డి, పుల్లారావు, మూర్తి, శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం

## –వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 13) ః ఉచిత వైద్య శిబిరం పేదల ఆరోగ్యం పరిరక్షణకు దోహదపడుతాయని చేవెళ్ల మండల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఊరెళ్ల, మొండివాగు గ్రామాల్లో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో వివిధ రోగాల నుంచి బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ మాట్లాడుతూ.... వర్షాకాలం కావడంతో సీజనల్‌వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీళ్లు ఉండడం వల్ల దోమలు స్వైర విహారం చేస్తాయని తెలిపారు. డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరాల్లో ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో రోగాన్ని గుర్తించి వైద్యం చేసుకోవచ్చున్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ జహంగీర్, ఉపసర్పంచ్ విఠలయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు సునుగంటి కుమార్, నాయకులు క్యాసాని ప్రభు, ఎండీ రఫిక్, అబ్జల్, మాజీ వార్డు సభ్యులు మల్లేష్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ కుటుంబ సభ్యులారా మనోస్థైర్యాన్ని కోల్పోవద్దు

## –శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 13) : రాజేం ద్రనగర్ నియోజ క వర్గ బీఆర్ఎస్ పార్టీలో ఇటీవల చోటు చేసు కుంటున్న పరిణామాలపై శంషాబాద్ మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు జయమ్మశ్రీనివాస్ తనదైన శైలిలో స్పందించారు. బీఆర్ఎస్ పార్టీలో పదవులు అణుభవించి పార్టీ కష్ట కాలంలో పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీకి ద్రోహం చేయడం సమంజసమా...? ప్రజలు ఇలాంటి నాయకులను గమనిస్తున్నారు. ఇలాంటి వారికి సరియైన సమయంలో తగిన బుద్ధి చెబుతారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క వక్తి వల్లనో ఎర్పడిందికాదు తెలంగాణ ఉధ్యమ స్పూర్తితో పటిష్టంగా వుందన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సమానమే అంత మాత్రాన బీఆరెస్ పార్టీ పని అయిపోయిందనడం మూర్కత్వమే అవుతుందన్నారు. సింహం ఒక అడుగు వెనక్కి తగ్గిందంటే దాని వెనకాల ఎంత బలమైన శక్తి వుందో తెలుసన్నారు. రాజకీయ పార్టీలో స్వలాభం కోసం కిందరు వస్తారు పోతారు కానీ బీఆర్ఎస్ ఒక శక్తి దాన్ని ఎవరు కదిలించలేరన్నారు. రాజేంద్రనగర్ కుటుంభ సభ్యులారా ఎవరూ అధైర్యపడనవసంలేదు రాబోయే రోజులు కేవలం బీఆర్ఎస్ పార్టీవేనన్నారు. బీఆర్ఎస్ మల్లీ అధికారం సాధించడం ఖాయమన్నారు. నిరంతరం అబద్దాలు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రేస్ ప్రభూత్వం తప్పిదాలను ప్రజా సమస్యలను ఎండగడుతు ప్రజలోకి వెళ్లి ప్రజా ఉధ్యమాలు చేసి ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. కొందరు వ్యక్తులు పోయినంత మాత్రాన బీఆర్ఎస్‌కి కలిగే నష్టమేమీలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజాబలం మెండుగా వున్నారు. రాబోయే రోజులు కేవలం బీఆర్ఎస్ పార్టీకే వున్నాయన్నారు.

# స్పోర్ట్స్ అథారిటి చైర్మన్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి అభినంధనలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 13): స్పోర్ట్స్ అథారిటి చైర్మన్‌గా పదవీ ప్రమాణస్వీకారం చేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డిని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం పర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన శివసేనారెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినంధించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రీడాభివృద్ధికి, యువ క్రీడాకారులకు ప్రోత్సాహమందించి తెలంగాణకు జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో గుర్తింపు తెచ్చేలా కృషిచేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఆయన వెంట కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు...

★ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి : గ్రామ పెద్దలు



మంచాల, మేజర్ న్యూస్ (జులై 13) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు జగన్, జయమ్మ, రాజమల్లయ్య, కేశవరావు, రాఘవేందర్‌లకు శనివారం గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమేనని, పని చేసిన చోట మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసిన ఉపాధ్యాయులకు బదిలీలు జరుగుతాయన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 17న రవీంద్రభారతిలో పద్మజారెడ్డి కాకతీయం



ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : కాకతీయ రాజవంశం కాలం నాటి ప్రాచీన నృాఎత్య సంప్రదాయాలను వునరుద్దరించడానికి, తెలంగాణ నృాఎత్య ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పేందుకు కాకతీయం నృాఎత్య నాటకం రూపొందించినట్లు ప్రముఖ నర్తకీమణి పద్మశ్రీ డాక్టర్ పద్మజా రెడ్డి తెలిపారు. గత పదేళ్లుగా విస్తృాఎత పరిశోధనలు చేసి తీర్చిదిద్దిన కాకతీయం రెండు భాగాలను ఇటు భారతదేశం, అటు అమెరికా లోని పలు వేదికలపై ప్రదర్శించి అభినందనలు అందుకున్నట్లు వివరించారు. సుసంపన్నమైన వారసత్వం, క్లిష్టమైన సుందరమైన నృాఎత్య ప్రక్రియలను ప్రోత్సాహిం చడంలో భాగంగా ఇప్పుడు కాకతీయం పార్ట్ 3 ప్రదర్శించనున్నట్లు పద్మజారెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం డా. పద్మజారెడ్డి ఆయా వివరాలు వెల్లడించారు. ఈ నెల 17వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు ప్రదర్శించే కాకతీయం నృాఎత్యాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తిలకించనున్నారు. రేవంత్ రెడ్డితో పాటు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృాఎష్ణారావు, పూర్వ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బి. వెంకటేశం పాల్గొంటున్నారు. దివంగత డా. పప్పు వేణుగోపాలరావు రచన కాకతీయంకు నృాఎత్య దర్శకత్వం డా. పద్మజారెడ్డి, సంగీతం పద్మశ్రీ డా. యెల్లా వెంకటేశ్వరరావు అందించారు. తెలంగాణ సాంస్కృాతిక వారసత్వానికి మద్దతు ఇచ్చేందుకు, సాంప్రదాయ కళలను వ్యాప్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృాషి చేయాలని, ఈ ఉదాత్త ప్రదర్శనను తి లకించేందుకు పెద్ద ఎత్తున తరలి రావాలని, ప్రవేశం ఉచితం అని డా. పద్మజారెడ్డి ఆహ్వాని స్తున్నారు.

## లాల్ దర్వాజా బోనాల వేడుకలకు ప్రత్యేక అధికారి నియామకం

### హర్షం వ్యక్తంచేసిన ఆలయ కమిటీ ప్రతినిధులు



చార్మినార్, మేజర్ న్యూస్: చారిత్రాత్మక లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయంలో ఈ ఏడు ఆషాడ బోనాల వేడుకల నిర్వహణ కోసం దేవాదాయ శాఖ ప్రత్యేక అధికారిగా అంజన రెడ్డి ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా లాల్ దర్వాజా ఆలయంలో భారీ ఎత్తున నిధుల వినియోగంలో అవకతవకలు జరిగినట్టు ఫిర్యాదులు రావడంతో దేవాయ శాఖ చొరవ తీసుకొని ప్రత్యేక అధికారిని నియమించింది. 2024 ఆషాడ బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తమ అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి నియామకం పట్ల సింహవాహిని మహంకాళి ఆలయ కమిటీ ప్రతినిధులు సి శివకుమార్ యాదవ్.. పోసాని సదానంద్ ముదిరాజ్.. సురేందర్ ముదిరాజ్. బద్రినాథ్ గౌడ్.. కాశీనాథ్ గౌడ్, రంగ శ్రీకాంత్ గౌడ్.. వులి కంటి నరేష్ లు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం జరిగే దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే సిద్ధం చేసినట్టు సురేందర్ ముదిరాజ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆషాడ బోనాల ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించడానికి దేవాదాయ శాఖ అధికారుల బృాఎందం అవసరమైనఅన్ని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మొత్తంలోనే అత్యంత భక్తి ప్రపత్తులతో కన్నుల పండుగ నిర్వహించే లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రం నలుమూలనచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది భక్తులు తరలి వస్తున్నారని ఆయన తెలిపారు. జులై 28న అమ్మవారికి బోనాల సమర్పణ.. అదే రోజు సాయంత్రం లోకకల్యానార్థం శాంతి కళ్యాణం మరుసటి రోజు జూలై 29న కన్నుల పండుగ నిమజ్జన ఊరేగింపు జరుగుతుందని ఆయన తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమాజంలో మహిళ పాత్ర ఎంతో గొప్పదని, మహిళలు అన్ని రంగాల్లో అభివృాఎద్ధి సాధించాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం 16వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ నల్ల పోచమ్మ ఆలయం వద్ద వెన్నెల పొదువు సంఘం మహిళా శక్తి అమ్మ ఆదర్శ ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్స్ స్టిచింగ్ కేంద్రాన్ని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు 16వ డివిజన్ మహిళా నాయకురాలు రజిత రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల నిర్వహణ బాధ్యతను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని, మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా నాయకురాలు సవిత జలంధర్ రెడ్డి,125వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శి, స్థానిక డివిజన్ మహిళలు ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ ని అన్ని రంగాలలో అభివృా ఎద్ధి పరిచి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. శనివారం 125 గాజులరామారం డివిజన్ శిరిడి హిల్స్ సంక్షేమ సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను కలిసి సిసి రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ మరమ్మతులు వంటి మౌలిక వసతుల కల్పనపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో 90 శాతం పనులు పూర్తి చేశామని, ఇంకా ఏమైనా పనులు మిగిలిపోయి ఉంటే అతి త్వరలోనే నూతన పనులను చేపట్టి త్వరితగత్న పూర్తి చేస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో షిరిడి హిల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు డి. బ్రహ్మ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యబాబు, సంయుక్త కార్యదర్శి వేణుగోపాల చారి, కోశాధి కారి జి. బాలకిషన్, సభ్యులు శివ, అంకిపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

### శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల

## సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యం

**నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,శ్రేయభిలాషుల కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరాను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృ ద్ధికి బాసటగా నిలవాలన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే గాంధీ పార్టీ మార్పుపై వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలిం ంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యంగా భావించి కాంగ్రెస్ పార్టీలో చేరానని ,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,శ్రేయభిలాషుల అభిష్టం మేరకు, వారి సూచనల మెరకు కాంగ్రెస్ పార్టీ లో చేరానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఏడు నెలలుగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటపడిందని , కాంగ్రెస్ పార్టీ లో చేరితే అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు , మాజీ కార్పోరేటర్లు, సీనియర్ నాయకులు , కార్యకర్తలు,అభిమానులు, శ్రేయభిలాషులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత నర్సింగ్ ట్రైనింగ్

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః పదోతరగతి పూర్తిఅయిన విద్యార్థినులకు(లేదా ఇంటర్‌ఫెయిల్ అయినా సరే) నర్సింగ్ ట్రైనింగ్, ఇంటర్‌పూర్తి అయిన విద్యార్థినులకు జీఎన్ఎం 3యేళ్ళశిక్షణ ఉచితంగా ఇవ్వడమే గాకుండా హాస్టల్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని ప్రముఖ రచయితి జాజుల గౌరీ ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు 98488 55366 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు**–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## ఎన్.ఆర్.ఐ దంపతులు రాచకొండ మహేష్ సుష్మల ఔదార్యం

### పేద విద్యార్థికి పది వేల రూపాయల వితరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం వనస్థలి హిల్స్ కాలనీలోని శ్రీ ఆదిత్య ఐ.ఐ.టి కాన్సెప్ట్ స్కూల్‌లో ఉచిత విద్యభ్యాసం చేస్తున్న పేద విద్యార్థికి ఎన్.ఆర్.ఐ దంపతులు ఆర్థిక సహాయం అందజేశారు. వనస్థలిపురం లోని శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్‌లో నర్ల లక్ష్మీప్రసన్న పదవతరగతి చదువుతుంది. ఈ విద్యార్థిని తల్లిదండ్రులు ఇద్దరు 2022లో చనిపోగా వృద్ధురాలైన నాయనమ్మ సంరక్షణలో లక్ష్మీప్రసన్న ఉంటుంది. విషయం తెలుసుకున్న శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డా.కె.ఎస్.వి సుధాకర్ విద్యార్థినికి గత మూడు సంవత్సరాలుగా పూర్తిగా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఈ విషయాన్ని వనస్థలి హిల్స్‌లో నివాసముంటున్న ఐ.పి.యం లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందిన అల్లాడి లక్ష్మీనారాయణ కెనడాలో ఉంటున్న తన కుమార్తె అల్లుడు రాచకొండ సుష్మ, మహేష్‌లకు వివరించారు. స్పందించిన ఎన్ఆర్ఐ దంపతులు పేద విధ్యార్థినిని తమ వంతు సహాయంగా ఆదుకోవాలనే సంకల్పంతో విద్యార్థినికి కావాల్సిన పుస్తకాలు, దుస్తులు, స్టేషనరీ ఇతర వస్తువుల కోసం తమ వంతుగా పది వేల ఆర్థిక సహాయం పంపించారు. అట్టి నగదును శనివారం అల్లాడి లక్ష్మీనారాయణ వనస్థలి హిల్స్‌లోని తన నివాసంలో విద్యార్థిని లక్ష్మీప్రసన్నకు అందజేశారు. గతంలో కూడా శ్రీ ఆదిత్య విద్యా సంస్థలో చదువుకుంటున్న సాయికుమార్‌కు కూడా లక్ష్మీనారాయణ ఆర్థిక సహాయం అందించగా ప్రస్తుతం ఆ విద్యార్థి ఇంజనీరింగ్ పూర్తి చేసి సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా స్థిరపడ్డారని ఈ సందర్భంగా శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ సుధాకర్ తెలిపారు. నిరుపేద విద్యార్థుల విషయాలను తెలుసుకొని వారిని ఆదుకోవాలనే సంకల్పంతో ఆర్థిక సహాయం అందజేస్తున్న అల్లాడి లక్ష్మీనారాయణ సువర్ణ దంపతులకు విద్యా సంస్థ చైర్మన్ కె.ఎస్.వి సుధాకర్, ప్రిన్సిపాల్స్ సరిత, మమత, ఆధ్యాపక బృందం, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్‌రెడ్డి యాదిరెడ్డి, కార్యదర్శి కంచి కృష్ణమోహన్‌లు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.